ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :113 మంగళవారం ఫిబ్రవరి 17 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## తెలంగాణ జాగృతిలో చింతల రాజలింగం చేరిక

**-ఎస్సీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడి నిర్ణయం**

**-పలు కుల సంఘాల నేతల సమక్షంలో కార్యక్రమం**

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (మనప్రజాప్రతినిధి): ఎస్సీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ కార్యక్రమం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో జరిగింది. చింతల రాజలింగం గారితో పాటు జిహెచ్ఎంసి పరిధిలోని పలు కుల సంఘాలకు చెందిన నాయకులు కూడా తెలంగాణ జాగృతిలో సభ్యత్వం స్వీకరించారు. సమాజ హక్కులు, సామాజిక న్యాయం కోసం కలిసి పనిచేయాలని







వారు తెలిపారు.తెలంగాణ జాగృతి వేదికగా బలహీన వర్గాల సాధికారత కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని నేతలు అభిప్రాయపడ్డారు. సమాజ అభివృద్ధి లక్ష్యంగా కార్యాచరణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చేరిక కార్యక్రమం సాదరంగా నిర్వహించబడింది. నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుని ఐక్యతతో ముందుకు సాగాలని సంకల్పించారు

## జనగామ చైర్మన్ ఎన్నికలో ఉద్రిక్తత

**-కౌన్సిలర్ కిడ్నాప్ ఆరోపణలతో హైడ్రామా -కోరం పూర్తి కావడంతో ఎన్నిక కొనసాగింపు**



జనగామ, ఫిబ్రవరి 16 (మనప్రజాప్రతినిధి): జనగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వేళ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 28వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ హఫీజ్ ఫాతిమాను మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకోవడంతో హైడ్రామా చోటుచేసుకుంది. ఆమె కిడ్నాప్ అయ్యిందని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. ఫాతిమాను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లేందుకు పోలీసులు యత్నించగా జనగామ ఎమ్మెల్యే పల్లా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీతో వాగ్వాదం జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని హఫీజ్ ఫాతిమా స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గెలిచానని, అదే పార్టీకే మద్దతు ఇస్తానని తెలిపారు. అనంతరం ఆమె మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్లారు.ఇదిలా ఉండగా, ఎన్నికను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. అయితే కోరం సభ్యులంతా హాజరైనందున ఎన్నిక వాయిదా వేయలేమని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ కొనసాగుతుందని ప్రొసీడింగ్ అధికారులు తెలిపారు

## వనపర్తి మున్సిపాలిటీలో కలకలం..

**-కాంగ్రెస్‌కు కౌన్సిలర్ రాజీనామా**

**-చైర్మన్ పదవి విషయంలో మోసం చేశారన్న ఆరోపణ**



వనపర్తి, ఫిబ్రవరి 16 (మనప్రజాప్రతినిధి): వనపర్తి మున్సిపాలిటీలో రాజకీయ కలకలం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి కౌన్సిలర్ చీర్ల రజిని చందర్ రాజీనామా చేశారు. చైర్మన్ పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆమె ఆరోపించారు. టికెట్ ఇచ్చిన సమయంలోనే చైర్మన్ అవకాశం ఇస్తేనే పోటీ చేస్తామని స్పష్టం చేశామని, కానీ ఎన్నికల తర్వాత ఆ హామీ నిలబెట్టుకోలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి తనను అమ్ముకున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మూడు తరాలుగా తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి పనిచేసిందని, తమ నమ్మకాన్ని పార్టీ వమ్ము చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే పార్టీ సభ్యత్వంతో పాటు పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన రజిని చందర్ రాజీనామా చేయడంతో స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ నాయకత్వం ఈ పరిణామంపై ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

## నల్గొండ కార్పొరేషన్ నా కల సాకారం కోమటిరెడ్డి

**-ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకారంతో గర్వం**

**-క్లీన్‌గ్రీన్‌స్మార్ట్ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యం**

**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



నల్గొండ, ఫిబ్రవరి 16 (మనప్రజాప్రతినిధి): నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు తన కల అని, ఆ కల సాకారమై అభ్యర్థులు ప్రజాప్రతినిధులుగా ప్రమాణ స్వీకారం చేయడం గర్వకారణమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. నల్గొండ తన జన్మభూమి అని, ఇక్కడి ప్రతి వీధి తనకు భావోద్వేగ అనుబంధమని తెలిపారు. నల్గొండను దేశం గర్వించేలా పరిశుభ్రహరితస్మార్ట్ నగరంగా తీర్చిదిద్దడమే తన జీవిత ఆశయమని చెప్పారు. రాజకీయాలకు తావులేకుండా, ఓడిపోయిన డివిజన్లలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమం, ప్రతి వీధికి ఆధునిక వసతులు చేరేలా కృషి చేస్తానని తెలిపారు. మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్‌తో పాటు నూతన కార్పొరేటర్లకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేలా సమిష్టిగా పనిచేయాలని కోరారు.ఫ్లోరోసిస్ వ్యతిరేక పోరాటం నుంచి నేటి నగరాభివృద్ధి వరకు తన ప్రయాణం కొనసాగుతుందని కోమటిరెడ్డి అన్నారు. నవ నల్గొండ నిర్మాణానికి అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## భూమి వివాదం కలెక్టరేట్ ఎదుట ఆత్మహత్యాయత్నం

**-కోర్టు ఆదేశాలు అమలు కాలేదని ఆరోపణ**

**-పెట్రోల్ పోసుకుని నిరసన తెలిపిన యువకుడు**



చిత్తూరు, ఫిబ్రవరి 16 (మనప్రజాప్రతినిధి): భూ వివాదంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తూ చిత్తూరు కలెక్టరేట్ ఎదుట ఓ యువకుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. వెదురు కుప్పం మండలం పచ్చికాపల్లం గ్రామానికి చెందిన సాయికుమార్ ఈ చర్యకు దిగినట్లు సమాచారం. తన భూమికి సంబంధించిన సమస్యపై న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వాటిని అమలు చేయడం లేదని సాయికుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు. సమస్య పరిష్కారం కోసం పలుమార్లు అధికారులను సంప్రదించినా ఫలితం లేకపోయిందని పేర్కొన్నాడు.కలెక్టరేట్ ప్రాంగణంలోనే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించడంతో అక్కడి సిబ్బంది, పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించారు. "ఈరోజు చనిపోతే రేపటి నుంచి ఆలోచించే పని ఉండదు" అంటూ సాయికుమార్ భావోద్వేగంతో మాట్లాడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. భూ వివాదానికి సంబంధించి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

## కరీంనగర్‌లో బీజేపీ చరిత్రాత్మక విజయం

**-మొట్టమొదటి బీజేపీ మేయర్ ప్రమాణ స్వీకారం**

**-కార్యకర్తల కృషికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కృతజ్ఞతలు**




కరీంనగర్, ఫిబ్రవరి 16 (మనప్రజాప్రతినిధి): కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో తొలిసారిగా భారతీయ జనతా పార్టీ మేయర్ ప్రమాణ స్వీకారం చేయడం చరిత్రాత్మక ఘట్టమని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. కరీంనగర్ మేయర్‌గా కొలగాని శ్రీనివాస్, ఉప మేయర్‌గా వై. సునీల్ రావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఇది కేవలం రాజకీయ విజయం మాత్రమే కాకుండా భావోద్వేగ క్షణమని బండి సంజయ్ అన్నారు. కార్పొరేటర్‌గా వార్డుల వారీగా పాదయాత్రలు చేసిన రోజుల నుంచి ఈ రోజు వరకు సాగిన ప్రయాణం తనకు వ్యక్తిగతంగా ఎంతో ప్రత్యేకమని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టిపై విశ్వాసం ఉంచిన ఓటర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ విజయానికి ప్రతి కార్యకర్త కృషి కారణమని ఆయన స్పష్టం చేశారు. ఒత్తిళ్లు, బెదిరింపులు, అవమానాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా పోరాడిన కార్యకర్తలే ఈ విజయానికి పునాది వేశారని పేర్కొన్నారు. కుట్రలు, ఒత్తిడి రాజకీయాల మధ్య కూడా బీజేపీ దృఢంగా నిలిచి విజయాన్ని సాధించిందన్నారు. కరీంనగర్ ప్రజలు మేయర్‌ను మాత్రమే ఎన్నుకోలేదు, చరిత్రను సృష్టించారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ బలోపేతానికి కేంద్ర నాయకత్వం అందించిన మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.

## పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

మనప్రజాప్రతినిధి//యాదాద్రి భువనగిరి:ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల , మాటూరు గ్రామంలోని పల్లె దవాఖనాని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రతి రోజు ఓ. పి కి ఎంతమంది వస్తున్నారని ఆరా తీశారు. ఆసుపత్రిలో డాక్టర్, మెడికల్ సిబ్బంది అందరూ వచ్చారా లేదా అని హాజరు రిజిస్టర్ పరిశీలించారు. హాజరు రిజిస్టర్ తనిఖీలో బాగంగా మాటూరు పల్లె దవాఖానలో అనధికారిక విధులకు గైర్హాజరు అయిన ఎం.పి.హెచ్. ఏ విజయరాణి కి షోకాజ్ నోటీసు జారీ చేశారు.ఆసుపత్రికి వచ్చిన సోమయ్య అనే వృద్ధుడిని కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి ఎందుకు వచ్చారని, ఏమీ సమస్య ఉందని అడిగి తెలుసుకున్నారు. సోమయ్య తన భార్యకు జ్వరం వచ్చిందని చెప్పడంతో సిబ్బంది వారి ఇంటికి వెళ్లి మందులు ఇచ్చి రావాలని కలెక్టర్

# శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం

## -బోనాల దుర్గమ్మ జాతర లో పాల్గొన్న సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి



విజయవాడ, ఫిబ్రవరి 15 (మనప్రజాప్రతినిధి): పొట్టకూటి కోసం కోవాబన్ను అమ్ముకుంటున్న సాధారణ పౌరుడిని కొందరు భయభ్రాంతులకు గురిచేయడం మంచిది కాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సభ్యుడు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు అన్నారు. ఈ ఘటన తర్వాత అనేక మంది చిరువ్యాపారులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. శివరాత్రి సందర్భంగా తాను వ్యాపారం చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని బాధ వ్యక్తం చేసిన బాధితుడికి వ్యక్తిగతంగా రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందించామని వెల్లడించారు. చిరువ్యాపారులు విక్రయించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించడానికి ఆహార భద్రతా అధికారులు ఉన్నారని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. వలి వంటి చిన్న వ్యాపారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సమాచార సాంకేతిక, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చిరువ్యాపారిపై జరిగిన దాడిని ఖండిస్తూ ప్రకటన విడుదల చేయడం ఆనందదాయకమన్నారు. ఈ ఘటనను మతం కోణంలో చూడకూడదని నాగబాబు విజ్ఞప్తి చేశారు. తక్కువ లాభంతో ఎక్కువ అమ్మకాలు చేస్తూ రోజువారీ ఖర్చులు నిర్వహించడం చిరువ్యాపారుల లక్ష్యమని పేర్కొన్నారు. పెద్దగా మూలధనం లేకపోయినా తమ కాళ్లపై తాము నిలబడాలనే సంకల్పంతో కూడళ్లలో, జాతర్లలో చిన్న దుకాణాలు పెట్టుకుని జీవనం సాగిస్తున్న వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది చిరువ్యాపారులుగా జీవనం సాగిస్తున్నారని, పట్టణ ప్రాంతాల్లో 40 శాతానికి పైగా పేద ప్రజలు వీరు విక్రయించే ఆహార పదార్థాలపై ఆధారపడుతున్నారని అధికారిక లెక్కలు చెబుతున్నాయని నాగబాబు తెలిపారు. చిరువ్యాపారుల సంక్షేమం, రక్షణ కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# కువైట్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## -రక్తదానం, సేవా కార్యక్రమాలతో నిర్వహణ
## -మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఆకాంక్ష



కువైట్, ఫిబ్రవరి 16 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను కువైట్‌లో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ కువైట్ అధ్యక్షురాలు అభిలాష గొడిశాల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధన నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు ఆయన అందించిన నాయకత్వం చారిత్రాత్మకమని కొనియాడారు. కేసీఆర్‌కు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు. త్వరలోనే మళ్లీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని కోరుకున్నారు. రాష్ట్ర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లే నాయకత్వం ఆయనదేనని అభిలాష గొడిశాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, ప్రమోద్, అయ్యప్ప, జగదీశ్, వసంత్, నరేందర్, జమీల్, రవి, నౌషి, రామ్‌చరణ్, హిమాన్త్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో వింత ఘటన

## -కుక్కలా వాహనాలపైకి దూకిన యువకుడు
## -మానసిక సమస్యగా వైద్యుల నిర్ధారణ



సాతారా, ఫిబ్రవరి 16 (మనప్రజాప్రతినిధి): మహారాష్ట్రలోని సాతారారహిమత్‌పూర్ రోడ్డులో అంగాపూర్ ఫాటా వద్ద వింత ఘటన కలకలం రేపింది. ఓ యువకుడు కుక్కలా ప్రవర్తిస్తూ రోడ్డుపై వెళ్లే వాహనాలపైకి దూకడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారంలోకి రావడంతో ఆ ప్రాంతంలో ఆందోళన నెలకొంది. తొలుత యువకుడికి రేబీస్ సోకిందేమోనని అనుమానం వ్యక్తమైంది. అయితే వైద్యులు పరిశీలించిన అనంతరం అతడు తీవ్రమైన మానసిక రుగ్మతతో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. ప్రస్తుతం అతడికి అవసరమైన వైద్యం అందిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.

# ఫిబ్రవరి 23 నుంచి ఇంటర్ పరీక్షలు

## -మొత్తం 10.57 లక్షల మంది విద్యార్థులు హాజరు
## -ఫస్ట్ ఇయర్ ప్రశ్నపత్రంలో కీలక మార్పులు



అమరావతి, ఫిబ్రవరి 16 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో ఫిబ్రవరి 23 నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షల నిర్వహణకు ఇంటర్మీడియట్ విద్యా మండలి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ ఏడాది మొదటి సంవత్సరంలో 5,31,275 మంది, రెండో సంవత్సరంలో 5,26,624 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మొత్తం 10,57,899 మంది పరీక్షలు రాయనున్నారు. ఈ ఏడాది మొదటి సంవత్సరంలో సిలబస్, ప్రశ్నపత్రాల విధానంలో కీలక మార్పులు చేశారు. ఇప్పటివరకు 24 పేజీల జవాబు పుస్తిక ఇస్తుండగా, ఈసారి మొదటి సంవత్సరం విద్యార్థులకు 32 పేజీల పుస్తిక ఇవ్వనున్నారు. ప్రశ్నపత్రంలోని అన్ని ప్రశ్నలకు అదే పుస్తికలో సమాధానాలు రాయాలి. అదనపు పేజీలు ఇవ్వబోమని మండలి స్పష్టం చేసింది. గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవ శాస్త్రంలో ప్రశ్నల సంఖ్య పెరగడంతో పేజీల సంఖ్యను పెంచారు. రెండో సంవత్సరం విద్యార్థులకు గతంలానే 24 పేజీల పుస్తిక ఇస్తారు. వృక్ష శాస్త్రం, జంతుశాస్త్రం పరీక్షలను కలిపి జీవ శాస్త్రంగా ఒకే ప్రశ్నపత్రం ఇస్తారు. పార్ట్ ఏలో వృక్ష శాస్త్రం నుంచి 43 మార్కులు, పార్ట్ బీలో జంతుశాస్త్రం నుంచి 42 మార్కులకు ప్రశ్నలు ఉంటాయి. వీటికి విడివిడిగా రెండు పుస్తికలు అందిస్తారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఒక మార్కు ప్రశ్నలు కూడా ప్రవేశపెట్టారు. ఆర్థిక శాస్త్రం, చరిత్ర, రాజ్యాంగ శాస్త్రం వంటి విషయాలకు కూడా ప్రశ్నల సంఖ్య పెరిగింది. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవ శాస్త్రంలో 85 మార్కులకు పరీక్ష జరుగుతుంది. ఉత్తీర్ణతకు 35 శాతం మార్కులు అవసరం. మొదటి సంవత్సరంలో ఒక్కో విషయానికి కనీసం 29 మార్కులు, రెండో సంవత్సరంలో 30 మార్కులు రావాలి. రెండు సంవత్సరాల మొత్తంలో 59.5 మార్కులు సాధిస్తే ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు.

# రేషన్ పంపిణీలో డిజిటల్ సంస్కరణలు

## -ఈ-రూపీ, అన్నపూర్ణ యంత్రాల ప్రారంభం
## -పారదర్శకత, వేగం పెంపు లక్ష్యం



గాంధీనగర్, ఫిబ్రవరి 16 (మనప్రజాప్రతినిధి): రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాలను అమలు చేస్తోంది. అక్రమాలకు అడ్డుకట్ట వేసి లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆధారిత విధానాన్ని ప్రవేశపెట్టింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో పైలట్ ప్రాజెక్టుగా ఈ విధానాన్ని ప్రారంభించగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ-రూపీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులు రేషన్ దుకాణాల్లో డిజిటల్ వ్యాలెట్ ద్వారా చెల్లింపులు చేసి సరుకులు పొందగలరు. రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఈ డిజిటల్ కరెన్సీ జమ అవుతుంది. క్యూఆర్ కోడ్, ఆధార్ ఓటీపీ ఆధారంగా లావాదేవీలు నిర్వహించబడతాయి. చెల్లింపు చేసిన వెంటనే నగదు నేరుగా డీలర్ ఖాతాలో జమ అవుతుంది. దీంతో మధ్యవర్తుల జోక్యం తగ్గడంతో పాటు ఎవరికెంత రేషన్ అందిందన్న వివరాలు తక్షణమే ప్రభుత్వానికి అందుతాయి. తూకంలో మోసాలకు కూడా అడ్డుకట్ట పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అన్నపూర్ణ గ్రెయిన్ యంత్రాల ద్వారా 24 గంటలు రేషన్ పొందే సౌకర్యాన్ని కూడా కేంద్రం తీసుకొస్తోంది. ఏటీఎం తరహాలో ఉండే ఈ యంత్రాల ద్వారా కేవలం 35 సెకన్లలో 25 కిలోల ధాన్యం పొందవచ్చు. డిజిటల్ కార్డు స్కాన్ చేసి, ఐరిస్ లేదా వేలిముద్ర ధృవీకరణ తర్వాత ధాన్యం అందుతుంది. మార్చి 2026 నుంచి గోధుమలు, కందిపప్పు, శనగలు, చక్కెర, ఉప్పు వంటి సరుకులను కూడా ఈ యంత్రాల ద్వారా పంపిణీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఈ విధానాన్ని త్వరలో దేశవ్యాప్తంగా విస్తరించనున్నారు. రేషన్ సరఫరాలో వేగం, పారదర్శకత పెంపే ఈ సంస్కరణల ప్రధాన లక్ష్యం.

# చైర్మన్ గా మొరిశెట్టి నివేదిత



(మనప్రజాప్రతినిధి ) //సూర్యాపేట ఫిబ్రవరి 17: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సూర్యాపేట మున్సిపాలిటీ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం సోమవారం నాడు స్థానిక మునిసిపల్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్నిక అధికారి సూర్యాపేట ఆర్డీవో వేణు మాధవరావు, సహాయ ఎన్నిక అధికారి, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నూతనంగా కౌన్సిలర్ గా ఎంపికైన సభ్యులు ఉదయం 10 :45 నిమిషములకు మీటింగ్ హాలుకు హాజరయ్యారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ రిజిస్టర్ లో ఎన్నికలలో విజయం సాధించిన 48 మంది గౌరవసభ్యుల పేర్లను నమోదు చేసుకుని, సంతకాలు సేకరించారు. అనంతరం 48 మంది సభ్యుల చేత ముందుగా సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎన్నిక అధికారులు వారికి శుభాభినందనలు తెలిపారు. అనంతరం మాస్టర్ ట్రైన ర్ చే చైర్మన్ ఎన్నిక, వైస్ చైర్మన్ ఎంపికపై నూతనంగా ఎంపికైన కౌన్సిలర్లకు అవగాహన కల్పించారు. అనంతరం 12:30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించారు .చైర్మన్ గా మొరిశెట్టి నివేదిత (46 వ వార్డు) పేరును గుణగంటి హేమ (44వ వార్డు) సభ్యురాలు ప్రపోజ్ చేశారు. వీరికి 31 మంది కాంగ్రెస్ సభ్యులు. ముగ్గురు ఇండిపెండెంట్ సభ్యులు చేతులెత్తి ఆమోదం తెలిపారు. వైస్ చైర్మన్ గా మహమ్మద్ షఫీ ఉల్లా (41వ వార్డు )పేరును నాగుల శ్రీనివాస్ (33వ వార్డు) నామ అరుణ(30వ వార్డు) లు ప్రపోజ్ చేశారు, వీరికి 31 మంది కాంగ్రెస్ సభ్యులు ముగ్గురి ఇండిపెండెంట్ సభ్యులు చేతులెత్తి ఆమోదం తెలిపారు. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఎక గ్రీవమైనది. అనంతరం చైర్మన్ మొరిశెట్టి నివేదిత, వైస్ చైర్మెన్ మహ్మద్ షఫీ ఉల్లా లకు, ఎన్నిక అధికారులు ఆర్డిఓ వేణుమాధవరావు సహాయ ఎన్నిక అధికారి సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి లు పుష్పగుచ్చాలను అందించి, శాలువాలతో సత్కరించి శుభాభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రేయిని రమేష్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో నడిపిస్తా: చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం పట్టణంలోని ప్రధాన వీధుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ చైర్ పర్సన్ గా నన్ను నియమించిన కాంగ్రెస్ పార్టీ కి ఎప్పుడు రుణపడి ఉంటానని తెలిపారు తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఏఐసీసీ సభ్యుడు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి పోతు భాస్కర్ లకు కృతజ్ఞతలు తెలిపారు నాపై నమ్మకం ఉంచిన సూర్యాపేట పట్టణ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ప్రగతి పథంలో దూసుకెళ్లడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆలేరు లో మున్సిపల్ చైర్మన్ పీఠం పై కాంగ్రెస్ జెండా

మనప్రజాప్రతినిధి //యాదగిరిగుట్ట:ఆలేరు లో మున్సిపల్ చైర్మన్ పీఠం పై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లో చైర్ పర్సన్ గా గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ గారు ఎన్నికయ్యారు.. వైస్ చైర్ పర్సన్ గా బరిగే రమ్య రామచందర్ గారు,ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారి యొక్క ఎన్నిక తర్వాత ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు పాల్గొన్నారు..ఈ శుభ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి వైకుంఠ ద్వారం వరకు ర్యాలీ నిర్వహించారు. కల్లర్ పూసుకుని స్వీట్స్ పంచుకొని ముదిరాజ్ ఉత్సవాలలో మునిగిపోయారు

# ఆలేరు లో మున్సిపల్ చైర్మన్ పీఠం పై కాంగ్రెస్ జెండా



మనప్రజాప్రతినిధి //యాదగిరిగుట్ట:ఆలేరు లో మున్సిపల్ చైర్మన్ పీఠం పై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లో చైర్ పర్సన్ గా గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ గారు ఎన్నికయ్యారు.. వైస్ చైర్ పర్సన్ గా బరిగే రమ్య రామచందర్ గారు,ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారి యొక్క ఎన్నిక తర్వాత ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారి పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు పాల్గొన్నారు..ఈ శుభ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి వైకుంఠ ధ్వారం వరకు ర్యాలీ నిర్వహించారు. కల్లర్ పూసుకుని స్వీట్స్ పంచుకొని ముదిరాజ్ ఉత్సవాలలో మునిగిపోయారు

# పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



మనప్రజాప్రతినిధి//యాదాద్రి భువనగిరి:ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల , మాటూరు గ్రామంలోని పల్లె దవాఖనాని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రతి రోజు ఓ. పి కి ఎంతమంది వస్తున్నారని ఆరా తీశారు. ఆసుపత్రిలో డాక్టర్, మెడికల్ సిబ్బంది అందరూ వచ్చారా లేదా అని హాజరు రిజిస్టర్ పరిశీలించారు. హాజరు రిజిస్టర్ తనిఖీలో బాగంగా మాటూరు పల్లె దవాఖానలో అనధికారిక విధులకు గైర్హాజరు అయిన ఎం.పి.హెచ్. ఏ విజయరాణి కి షోకాజ్ నోటీసు జారీ చేశారు.ఆసుపత్రికి వచ్చిన సోమయ్య అనే వృద్ధుడిని కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి ఎందుకు వచ్చారని, ఏమీ సమస్య ఉందని అడిగి తెలుసుకున్నారు. సోమయ్య తన భార్యకు జ్వరం వచ్చిందని చెప్పడంతో సిబ్బంది వారి ఇంటికి వెళ్లి మందులు ఇచ్చి రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు అన్ని ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్, సిబ్బంది అందరూ సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలో సంబంధిత వైద్యాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం...



ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :శ్రీకాళహస్తి పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి స్వామి అమ్మవార్ల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ డిప్యూటీ కలెక్టర్ నారాయణరావు . కుటుంబ సమేతంగా పట్టణంలోని సుజుకి షోరూం నందు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పరమేశ్వరుని అమ్మ జ్ఞాన ప్రసూనాంబ ఆశీర్వాదాలు పొందాలని ఇలాంటి మంచి కార్యక్రమాలు అనేకం చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో సుజుకి రవి కుటుంబ సభ్యులు మరియు వారి మిత్రులు జనమాల గురవయ్య,పానగల్ మురళి, గుండాల బాబు, ధనంజయలు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# విస్తృత స్థాయి తనిఖీలు.....తిరుపతి జిల్లా ఎస్పీ



ప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి నియోజకవర్గం ఫిబ్రవరి 16:మహాశివరాత్రి పురస్కరించుకొని శ్రీకాళహస్తి దేవాలయం సహా జిల్లా వ్యాప్తంగా శివాలయాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్ల క్షేత్రస్థాయిలో పర్యటించిన జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్.తిరుపతి జిల్లా 15 : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తి దేవాలయం సహా తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని శివాలయాలలో భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన భద్రతా, ట్రాఫిక్ మరియు సౌకర్యాల ఏర్పాట్లను జిల్లా పోలీస్ శాఖ సమగ్రంగా అమలు చేసింది.ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ వ్యవస్థ, అత్యవసర సేవల సిద్ధత తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.కపిల తీర్థంలో టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ మురళీకృష్ణ ఐపీఎస్., తో కలిసి సమీక్షించారు.భక్తుల దర్శనాలపై స్పష్టీకరణ.– మహాశివరాత్రి సందర్భంగా భక్తుల దర్శనాల విషయంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహణ జరుగుతోంది.– క్యూలైన్లు క్రమబద్ధంగా నిర్వహించబడుతున్నాయి.– మహిళలు, వృద్ధులు మరియు దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం జరిగింది.– ఎటువంటి తొక్కిసలాట లేదా గందరగోళ పరిస్థితులు లేకుండా దర్శనాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.– కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది.భద్రతా పరంగా ముఖ్య చర్యలు.– ప్రధాన ఆలయాలు, ఉప ఆలయాలు మరియు జలపాతాల ప్రాంతాలలో అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు.– సీసీ కెమెరాలు మరియు డ్రోన్ కెమెరాల ద్వారా అనునిత్యం పర్యవేక్షణ.– రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక ట్రాఫిక్ డైవర్షన్లు అమలు.– ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది విస్తృత మోహరింపు.– అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు క్యూఆర్టీ బృందాలు సిద్ధంగా ఉంచడం జరిగింది.– ఫైర్ సిబ్బంది, 112 అంబులెన్స్ మరియు వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండడం.– బాంబ్ డిస్పోజల్ & డాగ్ స్క్వాడ్ బృందాల ద్వారా విస్తృత తనిఖీలు.– అనుమానాస్పద వ్యక్తులు/వస్తువులపై ప్రత్యేక నిఘా.– లాస్ట్ & ఫౌండ్ హెల్ప్ డెస్కుల ఏర్పాటు.– పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా నిరంతర మార్గదర్శకాలు.ప్రత్యేకంగా కపిలతీర్థం, గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయం తదితర ప్రదేశాలలో అధిక రద్దీ ఉండే అవకాశం ఉన్నందున అక్కడ అదనపు బలగాలను మోహరించి ప్రత్యేక భద్రతా చర్యలు అమలు చేస్తున్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, భక్తులు పోలీస్ శాఖకు సహకరించి ట్రాఫిక్ మరియు భద్రతా నియమాలను పాటిస్తూ శాంతియుతంగా మహాశివరాత్రి వేడుకలను నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం



ప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం ఫిబ్రవరి 16: ఏర్పేడు మండలంలోని నచ్చానేరి చిందేపల్లి కుమ్మరగుంట గ్రామాలలో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ఏర్పేడు మండల కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తిలో దేవుడి పెళ్లి రోజున ప్రతి యేటా సామూహిక వివాహాలు నిర్వహించడం ఆనవాయితీ. ఆది దంపతులకు పెళ్లి జరిపే రోజు వివాహాలు జరిగితే ఆ జంటలు కలకాలం ఆనందంగా, అన్యోన్యంగా ఉంటాయని ప్రజల విశ్వాసం. కానీ ఈ పర్వదినాన బాల్య వివాహాలు చోటు చేసుకోవడం తీవ్ర ఆవేదనకు గురి చేస్తోంది. మన నమ్మకాలకు, విశ్వాసాలకు అమూల్యమైన బాల్యాన్ని బలి ఇవ్వడం (బాల్య వివాహాలు చేయడం) చట్ట రీత్యా నేరం. బాల్య వివాహలకు పాల్పడితే కుటుంబ సభ్యులు, బంధువులు, పూజారి మొదలు క్యాటరింగ్ చేసిన వారి వరకు ప్రతి ఒక్కరూ శిక్షార్హులే. 2009 నుంచి మాస్ మ్యారేజెస్ సందర్భంగా బాల్య వివాహల నిర్మూలన కొరకు ప్రగతి సంస్థ చేస్తున్న కృషి గురించి ఈ సందర్భంగా మేడం గారు వివరించారు. శివరాత్రి దేవుడి పెళ్లి, సామూహిక వివాహాల సమయంలో పట్టణం నలుమూలలా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి గవర్నమెంట్ డిపార్టుమెంటులతో కలిసి పనిచేస్తామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రత్న మేడం గారు బాల్యవివాహాలు చేసుకుంటే కలిగే అనర్థాల గురించి, అంగన్వాడి సేవలు గురించి వివరించారు. బాల్య వివాహల వల్ల కలిగే ఆరోగ్య పరమైన, మానసిక సమస్యల గురించి, టీనేజి ప్రెగ్నెన్సీ గురించి, మాతా శిశు మరణాలు గురించి వివరించారు బాల్య వివాహాలపై వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలి, బాల్య వివాహాలపై ఉపేక్షించేది లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో సి బి ఓ ఎస్. పిల్లలు,గ్రామస్తులు, ఏ డబ్ల్యు సి వర్కర్లు ఆశా వర్కర్లు ప్రగతి సంస్థ సిబ్బంది వెంకటేష్ మురగయ్య మొదలగు వారు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి సీఎం కప్ ఫెన్సింగ్ పోటీలకు ఆరుగురు ఎంపిక



మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 16: చేగుంట లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన రెండవ సీఎం కప్ ఎడిషన్ లో భాగంగా అండర్ 14 జిల్లాస్థాయి ఫెన్సింగ్ సెలెక్షన్స్ జరగగా, ఈ క్రీడల్లో పాల్గొనడానికి జిల్లా నలుమూలల నుండి 80 మంది వరకు క్రీడాకారులు,క్రీడాకారిణిలు పాల్గొనగా అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు అమ్మాయిలను, ముగ్గురు అబ్బాయిలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని జిల్లా యువజన మరియు క్రీడా అధికారి రమేష్, కోచ్ కర్ణం గణేష్ రవికుమార్ ఒక సంయుక్త ప్రకటన తెలిపారు, బాలికల విభాగంలో సుదీప్తి ఈఫీ విభాగంలో,యం.డి ఆఫ్రీను, ఫాయిల్ విభాగంలో,మనీషా సాబెర్ విభాగంలో ఎంపికవ్వగా,బాలుర విభాగంలో వినయ్ తేజ ఈఫీ విభాగంలో, ఫాయిల్ విభాగంలో అభినవ్, సాబేర్ విభాగంలో కునాల్ ఎంపికయ్యారని వారు తెలిపారు.ఎంపికైన వీరు ఈ నెల 20 నుండి 22 వరకు హైదరాబాద్ లోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లీశ్వరి రిఫరీలు నిశాంత్,స్వర్ణలత పాల్గొన్నారు.వీరు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.వైరా మండలం గన్నవరం గ్రామం నుండి కిన్నెర రాణి, తనకు ఇందిరమ్మ ఇంటికి సంబంధించి మొదటి విడత డబ్బులు జమ అయినట్లు, తదుపరి విడతల డబ్బులు జమకాలేదని, ఇప్పించుటకు కోరగా, హౌజింగ్ పిడిని పరిశీలించి, తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మంచుకొండ, కోయచిలక గ్రామ రైతులు, తమకు రఘునాధపాలెం మండలం, మంచుకొండ, కోయచిలక రెవెన్యూ శివాయిగూడెం పరిధిలోగల సర్వే నెంబర్లు 174, 175, 362, 364/92 లలో గల స్వంత వ్యవసాయ భూములకు, వైకుంఠదామం, డంపింగ్ యార్డులకు వెళ్లే దారిని, అట్టి భూమితో సంబంధం లేని వ్యక్తి నిరోధిస్తున్నట్లు, తమకు న్యాయం చేయాలని కోరగా, తహశీల్దార్ ను తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.కొనిజర్ల నుండి సయ్యద్ లాల్ బి కొనిజర్ల మండలం, గుండ్రాతిమడుగు రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 421/1/లూ లో 2 ఎకరాల భూమి తన పేరున ఉన్నట్టు, అట్టి భూమిలో 1 ఎకరం తన పెద్ద అమ్మాయికి బహుమానంగా రిజిస్ట్రేషన్ చేయించినట్టు, మిగిలిన ఎకరం భూమిని తన చిన్న అమ్మాయికి బహుమానంగా రిజిస్ట్రేషన్ చేయాలని మీ సేవ కేంద్రానికి వెళ్ళగా, అట్టి భూమి అసైన్డ్ భూమిగా చూపిస్తుందని, అట్టి దానిని పిఓపి నుండి తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహశీల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం అర్బన్ గోపాలపురం గ్రామం నుండి ఎస్ కె. రజియా, తనకు ఇల్లు లేదని, భర్త ఆక్సిడెంట్ అయి, ఇబ్బందుల్లో ఉన్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు చేయగా, హౌజింగ్ పిడి కి పరిశీలించి, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష



(మన ప్రజా ప్రతినిధి ఫిబ్రవరి 16):దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీల్లో ఒక వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు.శేరిపల్లి బంధారం గ్రామానికి చెందిన జక్కుల కుమార్ (తండ్రి: రాజయ్య) మద్యం సేవించిన స్థితిలో వాహనం నడిపినందుకు అతనిపై మోటార్ వాహన చట్టం1988 ప్రకారం సెక్షన్ 185 కింద కేసు నమోదు చేశారు. అనంతరం అతనిని గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు రెండు రోజుల జైలు శిక్ష విధించబడింది.తేదీ 16-02-2026న సంబంధిత న్యాయస్థానం ఆదేశాల ప్రకారం అతనిని సిద్దిపేట జైలుకు తరలించారు.ఈ సందర్భంగా ఎస్సై అరుణ్ కుమార్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ప్రజలకు హెచ్చరించారు. అలా చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించి ప్రాణ నష్టం కలగవచ్చని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని ఆయన సూచించారు

# గవర్నమెంట్ హాస్పిటల్ లో అన్ని వసతులు కల్పించాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలి ....జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలి రబీ సీజన్ ధాన్య సేకరణకు పూర్తి ఏర్పాట్లు చేయాలి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరు, రబీ ధ్యానం కొనుగొలు, రోడ్డు భద్రత పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజలకు అందించే వైద్యసేవలు, రబీ ధాన్యం సేకరణ, వేసవిలో త్రాగునీటి చర్యలు, రోడ్ సేఫ్టీ పనుల పురోగతి, గ్రామ పంచాయతీ భవనల నిర్మాణాలు, జిల్లా అధికారుల హాజరులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. గైర్హాజరు, విధులందు నిర్లక్ష్యాన్ని సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామాలలో గ్రామ పంచాయతీలకు భవనాలు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. ఇజిఎస్ లో భవనాల నిర్మాణం చేపట్టవచ్చుని, ఈ దిశగా మంజూరు పొందేందుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు మిషన్ భగీరథ ద్వారా వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా కార్యాచరణ చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. హ్యాండ్ పంప్ ల మరమ్మత్తులు, నీటివనరుల గుర్తింపు పూర్తి చేయాలన్నారు.రబీ సీజన్ దిగుబడి అంచనాలకు తగ్గట్టు కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టికి పెట్టుకొని, సమస్యలను అధిగమించాలన్నారు. గత ధాన్య సేకరణలో ఎదురైన సమస్యలు అధిగమించడానికి పరిష్కార చర్యలతో సిద్దంగా ఉండాలన్నారు. మిల్లర్లకు కొనుగోలుపై ముందే అవగాహన కల్పించాలని, సమస్యలుంటే ముందుగానే పరిష్కరించాలని అన్నారు. ధాన్య కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ప్రమాద ప్రాంతాల్లో రోడ్డు భద్రతా పనులు వేగవంతం చేయాలని, ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ ఆధారంగా గుర్తించిన ప్రధాన 30 బ్లాక్ స్పాట్ లలో స్పీడ్ కంట్రోల్ కు రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, రోడ్లపై లైన్ మార్కింగ్ తదితర పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష లో జడ్పీ సీఈఓ దీక్షా రైన, ఆర్&బీ ఎస్ఈ యాకుబ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. చందునాయక్, జిల్లా పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, డిపివో రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లకు సిపిఐ అభినందనలు



నేరేడుచర్ల( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ గా కొణతం వెంకట రెడ్డికి మరియు వైస్ చైర్మన్ గా ఎన్నికైన నూకల సందీప్ రెడ్డికి అభినందనలు తెలిపిన సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ఛా లక్ష్మి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ బీసీ హక్కుల సాధన సమితి పట్టణ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు అభినందించారు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ నేరేడుచర్ల లో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కార కొరకు నూతన పాలక వర్గం విశేష కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని ముఖ్యంగా ఇప్పటికీ అనేక వార్డులలో సిసి రోడ్లు సౌకర్యం లేక డ్రైనేజీ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ప్రజల కనీస అవసరాలు తీర్చాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉన్నదని పట్టపగలే నేరేడుచర్ల పట్టణంలో వీధిలైట్లు వెలుగుతూ ఉంటాయని దశాబ్దాల కాలంగా ఈ సమస్య పరిష్కారం కావడం లేదని నూతనంగా ఏర్పడుతున్న కాలనీల్లో డ్రైనేజీ వీధిలైట్లు సమస్య నెలకొను తున్నదని కొన్ని వీధులలో సీసీ రోడ్లు వేసినప్పటికీ ఆ వైపుఈ వైపు మట్టి పోయకుండా అత్యంత ప్రమాదకరంగా రోడ్లు వేసి ఉన్న విషయాన్ని నూతన పాలకవర్గం గమనంలోకి తీసుకోవాలని ఆయన సూచించారు భవిష్యత్తులో అన్ని రాజకీయ పార్టీల అన్ని ప్రజాసంఘాల సూచనలు పరిగణలోకి తీసుకొని రానున్న ఐదు సంవత్సరాలు సుపరిపాలన అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమము విజయవంతం చేయండి



జలుమూరు: ఫిబ్రవరి ప్రజా ప్రతినిధి:మంగళవారం మండలంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలని జలుమూరు పీహెచ్సీ వైద్యాధికారి జి. సుజాత అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏ,ఎన్,ఎం,లు, ఎం.ఎల్. హెచ్.పి.ఎస్ లు, ఆశాలు తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో గల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలలో నులిపురుగుల నిర్మూలన మాత్రలు విద్యార్థులకు పంపిణీ చేయాలని తెలిపారు.ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అన్నీ అంగన్వాడీ సెంటర్లలో ఉచితంగా ఇవ్వాలన్నారు. 1-2 వయసు పిల్లలకు 1/2 మాత్ర ఆల్బెండజోల్ 2-19 వయసు పిల్లలకు 1 మాత్ర ఆల్బెండజోల్ 400 ఎస్త్ర ఇవ్వడం జరుగును హాజరు కానీ పిల్లలకు మరల 24 తేదీన రెండో విడతగా ఈ మాత్రలు బాగా నమిలి మింగాలని సూచించారు. ప్రయోజనాలు; 1. రక్తహీనతను నివారించును 2. పోషకాల గ్రహితను మెరుగుపరుచును 3. శారీరక మానసిక అభివృద్ధికి దోహదపడును. పిల్లల సంఖ్య-5726. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ ఎస్. పద్మావతి, హెల్త్ సూపర్వైజర్ చిన్న రాజులు, హెచ్. వి. పద్మావతి, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ గా పీఠం దక్కించుకున్న కాంగ్రెస్ నాయకత్వం

- పాలకవర్గ సభ్యులతో ఎంపీ కుందూరి రఘువీరారెడ్డి
- నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ గా చిన వెంకటరెడ్డి
- వైస్ చైర్మన్ గా సందీప్ కుమార్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం
- గైర్హాజరైన బిఆర్ఎస్ సభ్యులు కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ




నేరేడుచర్ల//(మనప్రజాప్రతినిధిదినపత్రిక):నేరేడుచర్ల మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీతో కైవసం చేసుకున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో సోమవారం నిర్వహించిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవంగా విజయవంతంగా ముగిసింది. నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ గా కొణతం చిన్న వెంకటరెడ్డి వైస్ చైర్మన్ గా నూకల సందీప్ రెడ్డి లు ఎంపికయ్యారు. చైర్మన్, వైస్ చైర్మన్ గా




పదవులు చేపట్టిన ఇరువురి లో ఒకరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాగా మరొకరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కావడం విశేషం. సోమవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలో నూతన కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం మరియు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కొరకు జిల్లా పరిషత్ సీఈవో డి.శిరీష అధ్యక్షతన జరిగింది. మొదట పిసిసి ప్రధాన కార్యదర్శి ఈడుపుగంటి సుబ్బారావు కాంగ్రెస్ కౌన్సిలర్లకు విప్ జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికైన కౌన్సిలర్లు యారవ లక్ష్మి, కొణతం మంజుల, నన్నెపంగ శ్రీనివాస్, నూకల సందీప్ కుమార్ రెడ్డి, తాళ్ల లావణ్య, ఇంజమూరి శ్రీకాంత్, అబ్దుల్ కలీం మహమ్మద్, బొలిశెట్టి లక్ష్మయ్య, కొణతం చిన వెంకటరెడ్డి లు క్యాంపు నుండి నేరుగా మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరానికి వచ్చారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికైన కౌన్సిలర్లు గుగులోతు రవీందర్ నాయక్, దొండపాటి అప్పిరెడ్డి, వాసా జ్యోతి, ఇంజమూరి వెంకటమ్మ, మహమ్మద్ షాహిన్, టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన జనసేన పార్టీ నుండి ఎన్నికైన కౌన్సిలర్ అరూరు విజయలక్ష్మి లు వచ్చారు. సరిగ్గా ఉదయం 11 గంటలకు సమావేశానికి హాజరైన 15 మంది కౌన్సిలర్ల నుండి సంతకాలు సేకరించి తెలుగు అక్షరాల క్రమంలో సభ్యులందరిచే ప్రమాణ స్వీకారం చేయించారు. వెనువెంటనే బి ఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశ మందిరం నుండి వెళ్లిపోయారు. మధ్యాహ్నం 12.30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కొరకు తిరిగి సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లతో పాటు ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఎక్స్ అఫీషియో సభ్యుడిగా హాజరయ్యారు. చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికకు టిఆర్ఎస్ కౌన్సిలర్లు గైర్హాజర య్యారు.మున్సిపల్ చైర్మన్ గా కొణతం చిన్న వెంకటరెడ్డి ని 6 వ వార్డ్ కౌన్సిలర్ నూకల సందీప్ కుమార్ రెడ్డి ప్రతిపాదించగా, 12 వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ కలీం బలపరిచారు. వైస్ చైర్మన్ గా నూకల సందీప్ రెడ్డి ని 4 వ వార్డ్ కౌన్సిలర్ కొణతం మంజుల ప్రతిపాదించగా, 13వ వార్డు కౌన్సిలర్ బొలిశెట్టి లక్ష్మయ్య బలపరిచారు. చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికకు ఒక్కొక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఇంచార్జి శిరీష ప్రకటించారు. ఏకగ్రీవంగా గెలుపొందిన ఇరువురికి ఎన్నికల ఇన్చార్జి శిరీష బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకవర్గం సమావేశం ఎన్నిక సమావేశాన్ని మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, మేనేజర్ యాకూబ్ పాషా, ఎన్నికల మాస్టర్ ట్రైనర్లు మేకల సందీప్, జి దయాకర్, ఊటుకూరి పద్మనాభం లు నిర్వహించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఎస్ఐ రవీందర్ లు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. విజయోత్సవ ర్యాలీ నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికలు పురస్కరించుకొని మున్సిపల్



కార్యాలయానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చైర్మన్ వెంకటరెడ్డి వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి లతో పాటు ఆయా వార్డు కౌన్సిలర్ల ను పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఓ ప్రత్యేక వాహనంపై పాలకవర్గ సభ్యులు పట్టణంలో పలు వీధుల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు దారి పొడుగునా పూలు వెద జల్లుతూ బాణాసంచా పేల్చుతూ సందడి చేశారు.

# గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించిన ఎడ్లబండ్ల ఊరేగింపు



(మన ప్రజా ప్రతినిధి ఫిబ్రవరి 16):సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తి శ్రద్ధల మధ్య ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శంభుని గుట్ట చుట్టూ ఎడ్ల బండ్ల ఊరేగింపును నిర్వహించగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామీణ సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఈ ఊరేగింపు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను అలరించారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, సర్పంచ్ అనురాధ రమేష్, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.భద్రతా ఏర్పాట్లలో భాగంగా తోట సీఐ షేక్ లతీఫ్, స్థానిక ఎస్సై అరుణ్ కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ వేడుకల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు మరియు ఇతర గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు

# గౌరవ తెలంగాణ రాష్ట్రం బి.సి మరియు రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారి చేతుల మీదుగా పోస్టర్ అవిష్కరణ



అక్కన్నపేట మండల్.// మన ప్రజాప్రతినిధి.19: నేల అక్కన్నపేట మండలంలోని కేప్టన్ చౌడు తండాలో పిబ్రవరి 22 (ఆదివారం )రోజున శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి మహభోగ్ భండార్ మరియు సేవాలాల్ మహారాజ్ శోభాయాత్ర కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా అహ్వానించుచున్నాము ఈ కార్యక్రమంలో అల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అద్యక్షులు ధరావత్ తిరుపతి నాయక్, జిల్లా ఇంచార్జ్ భూక్యా రమేష్ నాయక్, విఠల్ మహారాజ్ తదితరులు వున్నారు

# బంజారా సమాజానికి సేవాలాల్ మహారాజ్ దిక్సూచి



అక్కన్నపేట మండల్. ఫిబ్రవరి మనప్రజాప్రతినిధి.16:కెప్టెన్ చౌడు తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు స్వరూపరాజు నాయక్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వరూపరాజు నాయక్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైనటువంటి సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకొని భోగ్ బండార్ ప్రతి సంవత్సరం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సేవలాల్ మహారాజ్ సేవా గుణం కలిగి బంజారాల యొక్క చైతన్యాన్ని మద్యం మత్తు పదార్థాలకు బానిస కాకుండా విద్యను తన ఆయుధంగా మలుసుకొని ముందుకెళ్లాలని జాతిని గౌరవించే లాగా ముందుకు తీసుకొని పోవాలని సేవాలాల్ మార్గం బంజారా సమాజానికి మార్గదర్శకం చేశారు ఇలాంటి మహనీయుడు మా జాతిలో పుట్టినందుకు మా తండాలలో మా రాజ్యం కావాలని ఆ రోజే సూచించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు మా సేవాలాల్ మారాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అర్జున్ నాయక్ వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ పెద్దలు అమ్మలు అక్కలు పాల్గొని దేవుని ఆశీస్సులు తీసుకున్నారు